# అధ్వానంగా ఎన్నెస్పీ మైనర్ కాల్వలు

- కంపచెట్లతో మూసుకుపోయిన కాల్వలు
- ఆక్రమణకు గురవుతున్న కట్టలు
- ఇప్పటికే మరమ్మతులకు రూ.52 కోట్లు మంజూరు
- పనులు ప్రారంభించని యంత్రాంగం


ప్రధాన గేటు వద్ద కోతకు గురైన కాల్వ కట్ట


కొట్టుకుపోయిన తూములు

**పాలకవీడు :** నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలకు అనుసంధానమైన జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని మైనర్ కాల్వలు మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా తయారయ్యాయి. పాలకవీడు మండలంలో 90 శాతం రైతు ఈ కాల్వలపై ఆధారపడి సాగు చేస్తుంటారు. ఆర్9, ఆర్10, ఆర్11, ఆర్12, ఆర్13, ఆర్ 14,15 మైనర్లు కంపచెట్లతో నిండిపోయాయి. కాల్వ కట్టల కోతకు గురై చాలా చోట్ల బలహీనంగా ఉన్నాయి. కాల్వలకు ఇరువైపులా బాటలు లేక రైతుల అవస్థలు పడుతున్నారు. ఆర్12 కాల్వ షట్టర్ వద్ద సీసీ ధ్వంసం చేసి సపోర్టు ఐరన్ చానల్‌ను దుండగలు ఎత్తుకెళ్లారు. పైగా ఆ కాల్వలు కోతకు గురై విరిగిపోయిన తూములు దర్శనమిస్తున్నాయి. జాన్‌పహాడ్ మేజరు పరిధిలో ఆర్12 పరిధి నుండి సీసీలైనింగ్ పనులకు రూ. కోట్లు 52.11లు మంజూరైనట్లు నీటిపారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.

**గతంలో మరమ్మతులు చేపట్టినా..**

మండలంలో ఎన్నెస్పీ మైనర్ కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. గతంలో ప్రపంచ బ్యాంకు నిధులతో కాల్వలకు మరమ్మతులు చేపట్టినా కొంత కాలానికే శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రస్తుతం ఇరువైపులా కంపచెట్లు పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. అంతేగా ఆ ప్రవాహానికి కంప కొట్టుకొచ్చి తూముల్లో ఇరుక్కుని కాల్వకట్టలు కొట్టుకుపోయిన దాఖలాలు ఉన్నాయి. ఈ కాల్వల ద్వారా మండలంలో దాదాపు 15వేల ఎరకాలకు సాగునీరు అందాల్సి ఉంది. కాల్వల పరిస్థితి ఇలా ఉంటే చివరికి భూములకు నీరు చేరేదెలా అన్ని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఆధునీకరణలో భాగంగా కాల్వలకు ఇరువైపులా నిర్దేశించిన కొలతల మేరకు కట్టల నిర్మాణం, బాటలు తీయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు అలాంటి దాఖలాలు కనిపించ లేదు. కొన్ని చోట్ల కాల్వ కట్టలు పూర్తిగా ఆక్రమణకు గురవుతున్నాయి. ఎప్పటికప్పుడు కాల్వలు పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం పరిస్థితుల్లో సాగర్ జలాశయలో తగినంత నీరు లేకపోవడంతో ఆయకట్టుకు సాగు నీటిని విడుదల కష్టంగా మారింది. కృష్ణానదిపై ఎగువ ప్రాజెక్టుల్లో పూర్తిస్థాయిలో నిండాయి. ఈ నెల చివరి వారంలో తుఫాన్లు ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. ఏక్షణమైనా వరదలు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకుని కంపచెట్లను తొలగించడం, కోతకు గురైన చోట కట్టలు పటిష్టపరచడం, ప్రధాన తూముల వద్ద గేట్లు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**త్వరలో పనులు ప్రారంభిస్తాం**

కాల్వలు కోతకు గురి కావడం, షట్టర్లు పనిచేయకపోవడం వాస్తవమే ఇప్పటికే పనులను గుర్తించాం. జాన్‌పహాడ్ మేజర్, మైనర్ కాల్వలకు ప్రభుత్వం రూ.52 కోట్లు మంజూరు చేసింది. త్వరలో పనులు చేపడుతాం. రికార్డుపరంగా మైనర్ కాల్వలు ఇరువైపులా బాటలు, కట్టలు పటిష్టపర్చడం, అక్రమంగా కాల్వ కట్టలకు రైతులు వేసిన పైపులను తొలగించడం, సబ్‌మైనర్ పంట కాల్వలను తీయించే పనులు పూర్తి చేస్తాం.

– సతీష్, ఎన్నెస్పీ ఏఈ, పాలకవీడు

# వైఎస్సార్‌టీపీలో బీసీలకు పెద్దపీట


మాట్లాడుతున్న మర్రి యశోదరెడ్డి

**హుజూర్‌నగర్ :** వైఎస్సార్ తెలంగాణ పార్టీలో బీసీలకు ఆపార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పెద్ద పీట వేస్తున్నారని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మర్రి యశోదరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల ఎదుగుదలకు వైఎస్సార్‌టీపీ మంచి వేదిక అన్నారు. వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవీఆర్)ను హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా షర్మిలమ్మ ప్రకటించడం హర్షణీయమన్నారు. జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంతో రాజకీయ అనుభవం ఉండి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవులు చేపట్టి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మనలను పొందుతున్న వ్యక్తి జేవీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి, కొణతం రామిరెడ్డి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి సునీత, యువజన నాయకులు తమ్మిశెట్టి నరసింహ పాల్గొన్నారు.

# బీసీ బంధు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకేనా !


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల తీసుకువచ్చిన బీసీ బంధు పథకం కేవలం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకేనా అని సీపీఐ మండల కార్యదర్శి పాకల వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని కొండాయిగూడెంలో నిర్వహించి ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులు దరఖాస్తు చేసుకుంటే కేవలం బీఆర్‌ఎస్‌లోని బీసీ కార్యకర్తలకు ఈ పథకాన్ని అమలు చేయడం దురదృష్టకారమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కడియాల అప్పయ్య, వెంకట్ రెడ్డి, ఏసుపాదం, అంబటి వెంకట్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, రామయ్య, వెంకన్న, ప్రేమానందం, దానియేలు, కాశయ్య, సైదిరెడ్డి, సంజీవరెడ్డి, ప్రసాద్, కృష్ణ తదితరులున్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్


చిలుకూరు : అరెస్టయిన నాయకులు


నడిగూడెం లో..

**కోదాడరూరల్ :** సూర్యాపేటలో నిర్వహించనున్న సీఎం సభను అడుడకుంటారిన అనుమానంతో కోదాడ కాంగ్రెస్ నాయకులను ఆదివారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేసి పట్టణ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అరెస్టయిన వారిలో వంగవీటి రామారావు, పట్టణ నాయకులు ఉన్నారు.

**మునగాల :** సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటారనే అనుమానంతో మునగాల మండల కాంగ్రెస్ నాయకులను ఆదివారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, వీరబాబు, శంకర్ ఉన్నారు.

**మునగాల :** నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధారవత్ రవిని ఆదివారం మునగాల పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట పర్యటనకు వస్తున్న నేపథ్యంలో తనను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు ముక్త కంఠంతో ఖండించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి మైద్యం టెండర్లపై ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదన్నారు.

**నడిగూడెం :** అక్రమ అరెస్టులు తగదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను అన్నారు. ఆదివారం కేసీఆర్ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటారని అనుమానంతో నడిగూడెం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, నాయకులు రేపాల పురుషోత్తం, నాగరాజు, రియాజ్, శ్రీరామ్, విజయ్, గోపి ఉన్నారు.

**చిలుకూరు :** సూర్యాపేటలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో మండలంలోని పలువురు నాయకులను ఆదివారం ఉదయం ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, రెండో ఏఎస్ఎంలు భూలక్ష్మి, నాయకులు ఉన్నారు. వీరిని వ్యక్తిగత పూచికతో సాయంత్రం విడుదల చేశారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు


కోదాడ : రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పద్మావతి, కాంగ్రెస్ నాయకులు


హుజూర్‌నగర్‌లో..


మునగాలలో..


హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో..

**కోదాడ :** రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ పరిధిలోని ఆయన విగ్రహానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని ప్రగతిమార్గంలో నడిపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, నిరంజన్‌రెడ్డి, గంధం యాదగిరి, కర్రి సుబ్బారావు, బాగ్దాద్, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాల్‌రెడ్డి, వెంకటాచారి, రజనీకాంత్, బాబా, బాజాన్, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** భారతదేశంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఐఎన్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, పీసీసీ మాజీ సభ్యులు సాముల శివారెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, కౌన్సిలర్ శ్రవణ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు గిరిబాబు, నాయకులు మల్లయ్య, వీరబాబు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాములు, సైదులు, రామారావు, సుదర్శన్, రాము, జానయ్య, సైదులు, ఉద్దండు, జగన్, యలమంద, కోటయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, రామయ్య వీరబాబు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, యారగని బిక్షం, నర్సింహారావు, అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండునాయక్, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, శ్రీను. కోటేశ్వర్‌రావు, సైదానాయక్, శ్రీను, జానీ, శ్రీరాములు, వెంకన్న, మట్టయ్య, సతీష్, వీరబాబు తదితరులున్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న శీలం శ్రీను

**మఠంపల్లి :** తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల , పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3వేలు చెల్లిస్తామని, అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుతామని ఇచ్చిన హామీని పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో మండల సీఐటీయూ కన్వీనర్ సయ్యద్‌రస్ మియా, ఇంటిరవి, లాల్‌సాబ్ కుమారీ, నాగరాజు, గోవిందమ్మ, సంతోషి, దేవదానం పాల్గొన్నారు.

# మిత్రమండలి సేవలు అభినందనీయం


పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న శ్రీనివాసనాయుడు

**కోదాడ రూరల్ :** దివంగత గాలి రమేష్ నాయుడు మిత్ర మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు అభినందనీయమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో రమేష్ నాయుడు 34వ వర్ధంతి సందర్భంగా 300 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 33ఏళ్లుగా మిత్రమండలి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు అన్నదానాలు, రక్తదానాలు, విద్యార్థులకు నోటుబుక్స్, కరోనా కాలంలో నిత్యావసర వస్తువులను అందజేసి పేదలను ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసునాయుడు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె.బాజాన్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు భుక్య రవినాయక్, న్యాయవారి మోష, పట్టానాగరాజు, సుధాకర్‌గౌడ్, బర్మావత్ రాజీవ్, షేక్.రఫి, సీతరాంసింగ్, వంశీయాదవ ఉన్నారు.

## పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి

**మేళ్లచెరువు :** మండలకేంద్రం పరిధిలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమకు సరిపడా గదులు లేకపోవడంతో పాటు ఉన్న వాటిలో హాస్టల్ గదిలోనే తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గదుల్లో ఫ్యాన్లు సరిపడా లేవని మోనూ పాటించడం లేదన్నారు. ఈవిషయంపై ప్రిన్సిపాల్ మురళీని వివరణ కోరగా ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఏజెన్సీలకు టెండర్ రాకపోవడంతో మెనూ అందించలేకపోతున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో ఏజెన్సీలు నియామకం జరుగుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులూ ఉండటంతో గదులు సరిపోవడం లేదన్నారు. నూతన గదుల నిర్మాణం పూర్తికాగానే సమస్యలు పరిష్కారమవుతుంది.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



**మునగాల :** మండలంలోని ముకుందాపురంలో చేతికి అందే విధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అది కేవలం రెండు అడుగుల ఎత్తులో ఉండి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు సంబంధిత శాఖకు చెందిన ఏఈ, డీఈలకు మొరపెట్టుకున్నప్పటికీ వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. భవిష్యత్‌లో ఏదైన ప్రమాదం సంభవిస్తే సంబంధిత శాఖకు చెందిన అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇప్పటికైన అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలి


మాజీ మంత్రిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**హుజూర్‌నగర్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలని మహారాష్ట్ర ఎమ్మెల్సీ నిలయ్‌నాయక్, జిల్లా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి రవీంద్రనాయక్ అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రవాస్ యోజనలో భాగంగా ఆదివారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆపార్టీ నియోజకవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. రాబోయేఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయలని ఆ దిశగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. తొలుత బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి వారిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల పదాధికారులు, అన్ని మండలాల అధ్యక్షులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కారుపోతుల అంజన్నకు నివాళి

**తిరుమలగిరి :** ప్రజానాట్య మండలి పూర్వ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు కారుపోతుల అంజన్న 28వ వర్ధంతిని తాటిపాముల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. భూస్వామ్య పెత్తందారి వ్యవస్థపై పోరాటాలు చేశారని, అక్షరాస్యత ఉద్యమంలో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి అంజన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడెం లింగయ్య, ఉప్పలయ్య, వెంకటయ్య, సోమయ్య, ఎర్ర యాదగిరి, నాయిని కృష్ణ, సజ్జన్‌కుమార్, రాజన్న, రమేష్, అశోక్, వెంకటయ్య, రాజు, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.


తాటిపాములలో నివాళులర్పిస్తున్న నాయకులు

## కాంగ్రెస్‌లో చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి

**నేరేడుచర్ల :** ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి టీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి ఆ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాన్నున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తాళ్ల సురేష్‌రెడ్డి, కట్టా సత్యనారాయణరెడ్డి, నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, పాండునాయక్, జంగిలి వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, కోటేశ్వర్‌రావు, తరి సోమయ్య, శ్రీను, శ్రీరాములు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలని వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**నాగారం :** శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐయూ పోలిట్‌బ్యూరో సభ్యుడు భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరుతూ ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వి.మట్టయ్య మాట్లాడారు. భీంరెడ్డి నరసింహారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పరితపించి, గోదావరి జలాలు అందించేందుకు కృషి చేశారని అన్నారు. శ్రీరాంసాగర్ కోసం అహర్నిశలు కృషిచేసిన బీఎన్‌రెడ్డి పేరును ఎస్సారెస్పీ 2వ దశ కాలువలకు పెట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు షేక్ నజీర్, సైదమ్మ, పోతుగంటి కాశీ, గోపి, భరత్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ‘గృహలక్ష్మి’లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**హుజూర్‌నగర్ :** గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పిచ్చయ్య కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక దివ్యాంగులు పాల్గొన్నారు.

## వామపక్ష నాయకుల అరెస్టు తగదు

**తుంగతుర్తి :** సీఎం కేసీఆర్ సూర్యాపేట జిల్లా పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, ఇతర వామపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయ తగదని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏం ప్రగతి సాధించారని ప్రగతి నివేదన సభ పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రగతి నివేదన సభలో ప్రభుత్వ అసమర్థత బయట పడుతుందనే భయంతోనే అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యులు నర్సయ్య, లక్ష్మయ్య, రాములు, సుగుణమ్మ, పరశురాములు, నారాయణ, మైసయ్య పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు ప్రతి జిల్లాలో ఒక అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

**ఆత్మకూర్ (ఎస్) :** రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 15 శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌లకు ప్రతి జిల్లాలో ఒక అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల కార్యదర్శి నీలం క్రిష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం నెమ్మికల్లులో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రంగాల్లో వెనకబడిన ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏకు మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు జంగా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గంగరబోయిన శ్రీనివాస్, కోలా కరుణాకర్, సారగుండ్ల వెంకన్న, లక్ష్మీనర్సు, నాయిని సైదులు, శ్రీను, కిరణ్, మల్సూర్, రమేష్, లింగయ్య, మధు, హరీష్, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### కేఎల్ఆర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**కోదాడరూరల్ :** పట్టణ పరిధిలోని కేఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లెబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా గంధం శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా పాలిశెట్టి నవీన్, కోశాధికారిగా కనక దుర్గ, కల్చరల్ సెక్రటరీగా సతీశ్‌తో పాటు ఏడుగురిని డైరెక్టర్‌లుగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పాలేటి నాగేశ్వరరావు, బోళ్ల సైదిరెడ్డి వ్యవహరించారు.

### వైభవంగా గ్రామదేవతల పండుగ


బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

**కోదాడరూరల్ :** మండల పరిధిలోని కాపుగల్లు , దోరకుంటలో గ్రామదేవతలైన ముత్యాలమ్మ పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు బోనాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

### త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**నేరేడుచర్ల :** త్రైత సిద్ధాంత భగవద్గీతపై నేరేడుచర్లలో ప్రబోధసమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సభ్యులు సమాజంలో కులమతాలు, తారతమ్యాలను రూపుమాపేందుకు ప్రజల మధ్య ఉన్న అసమానతలను తొలగించేందుకు భగవద్గీత జ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సమితి ప్రచార కర్తలు జాస్తీ శివ రామకృష్ణ, మహేష్, హిందూ, నర్సింహ్మా, శైలజ, అరుణ, లావణ్య, హిమశ్రీ, రంజాన్‌బి తదితరులున్నారు.

### చేతి సంచులు పంపిణీ


చేతి సంచులు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**నేరేడుచర్ల :** నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్లాస్టిక్ కవర్లతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడక వలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా మానవాళికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అనంతరం ప్రజలకు చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

### నేడు కంటి వైద్యశిబిరం

**భానుపురి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీవిజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వర్ రావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### శివగంగ యాదవ సంఘం కమిటీ ఎన్నిక

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్‌లో శివగంగ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లం లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా ఉగ్గం లక్ష్మణ్, కోశాధికారిగా మంచాల రమేష్, డైరెక్టర్లుగా కంపసాటి వీరయ్య, బొల్లం అశోక్, ఉప్పుల అనిల్, గైగుళ్ల వెంకన్న, పస్తాల సోమయ్య, మంచాల ఓదేలు, పెద్దబోయిన అవిలమ్మ, రాజబోయిన అవిలమ్మ ఎన్నికయ్యారు. వీరమల్లు, నర్సయ్య, లింగయ్య, లింగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

### ఎస్ఐలుగా ఎంపికైన అభ్యర్థులకు సన్మానం


సన్మానిస్తున్న కోచ్ నాగేశ్వరరావు

**నడిగూడెం :** ఇటీవల ఎస్ఐలుగా ఎంపికైన అభ్యర్థులను ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ పాతకొట్ల నాగేశ్వరరావు, ఎస్ఐ అభ్యర్థులు కొండ తేజవంశీ, బి.మధుసూదన్ రెడ్డి, బోళ్ల సందీప్‌రెడ్డి, సాయిలు ఉన్నారు.